31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 17 జనవరి 2026 పేజీలు : 8

## మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 16 :** రానున్న మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ధర్మపురి పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించారు. ఓటర్లకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికలు శాంతియుతంగా సజావుగా నిర్వహించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అంతకుముందు ధర్మపురి పట్టణంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన పరిమాణం లో ఇల్లు నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో అందరికి ప్రాధాన్యత ఉంటుంది



◆తన గెలుపుకు కృషి చేసిన వారిని మరిచిపోను

◆అందరం కలిసి ధర్మపురిని అభివృద్ధి చేసుకుందాం

◆20న ధర్మపురికి ఉపముఖ్యమంత్రి భట్టి రాక

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు విలేకరి, ధర్మపురి,జనవరి 16 :** ధర్మపురి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో కొత్త పాత అని తేడా లేకుండా అందరికీ ప్రాదాన్యత కల్పిస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం ధర్మపురి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మంత్రి అడ్లూరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో నా ఎన్నికల్లో కష్టపడ్డ వారిని మరిచిపోనని అందరికి న్యాయం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాప్రయోజన సంక్షేమ ప థకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని సాదరంగా స్వాగతిస్తున్నా మన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారితో పాటు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులందరినీ సమన్వయం చేస్తూ,ప్రతి -2లో



## రైతు భవితవ్యంపై మబ్బుల ముసుగు

# చలి గుప్పెట్లో వరిసాగు

**(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)**

శీతాకాలం తీవ్రత ఈసారి వరి సాగుపై గట్టిగానే ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా నాటు వేయాల్సిన కీలక దశలో వరి నారు ఎదుగుదల కనిపించకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఉత్తర తెలంగాణ జిల్లాలలో సాధారణంగా ఈ సమయానికి నారు బలంగా పెరిగి నాటు వేయడానికి సిద్ధంగా ఉండాల్సినప్పటికీ, చలి ప్రభావంతో నారు పెరుగుదల పూర్తిగా మందగించింది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడం, ఉదయం వేళల్లో పొగమంచు, మబ్బులు ఎక్కువగా ఉండటంతో నారుకు అవసరమైన వేడి, సూర్యకాంతి అందడం లేదు. దీని ఫలితంగా నారు పసుపు రంగుకు మారటం, పొడవు పెరగకపోవడం, వేర్లు బలపడకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో నాటు వేస్తే మొక్కలు నిలదొక్కుకోకపోయే ప్రమాదం ఉండటంతో, రైతులు నాటు ప్రక్రియను వాయిదా వేయాల్సి వస్తోంది.నాటు ఆలస్యం కావడంతో సాగు కాలపట్టిక మొత్తం దెబ్బతింటోంది. ఇప్పటికే విత్తనాలు, నీరు, నారుమడుల తయారీకి ఖర్చు చేసిన రైతులు, ఇప్పుడు మరోసారి నష్టం భరిస్తామేమోనన్న భయంతో ఉన్నారు. ఒకవైపు కూలీల కొరత, మరోవైపు వాతావరణ అనిశ్చితి కలిసి రైతును సంక్షోభంలోకి నెట్టుతున్నాయి. నాటు ఆలస్యం అయితే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉండటంతో పాటు, పంట కాలం ముందుకు సాగి చివర్లో మరోసారి వాతావరణ దెబ్బ తగిలే అవకాశం కూడా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితిపై వ్యవసాయ శాఖ వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయిలో నిపుణుల పర్యటనలు నిర్వహించి, చలి ప్రభావాన్ని తట్టుకునేలా నారుకు తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన సూచనలు ఇవ్వాలి. అవసరమైతే ప్రత్యామ్నాయ నారు అభివృద్ధి -2లో

### సదర్మాట్ బ్యారేజ్ ప్రారంభోత్సవానికి

## హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

◆మర్యాదపూర్వకంగా కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 16 :** సదర్మాట్ బ్యారేజ్ ప్రారంభోత్స వానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**సాగునీటి అంశాలు :**

గంగనాల ప్రాజెక్ట్‌లోకి ప్రత్యేక తూము ద్వారా నీరు అందించాలని ఎమ్మెల్యే కోరారు దీని ద్వారా వేములకుర్తి ఫకీర్ కొండాపూర్ యమాపూర్ మొగిలిపేట సంగెం శ్రీరాం పూర్ కొత్త-పాత ధామ్రాజ్‌పల్లి ఓబులా పూర్ గ్రామాలకు చెందిన సుమారు 8,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి లబ్ధి చేకూరుతుందని వివరించారు. నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని మల్లాపూర్ మండలంలోని గొర్రెపెల్లి చెరువు పునరు ద్ధరణ 2లో

## హోమ్ మెడ్ పేరుతో కస్టమర్లకు గుల్ల



**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి 16 :**

జగిత్యాల పట్టణంలో హెూమ్ మేడ్ పేరుతో కస్టమర్లను గుల్ల చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. పట్టణానికి చెందిన నవీన్ కొత్త బస్టాండ్ వద్ద ఉన్న రాజు స్వీట్స్‌కి వెళ్లి, ఇంట్లో తయారు చేసిన తొక్కు అని నమ్మి ఒక కిలో రూ.180కి దొరికేదాన్ని రూ.400కు కొనుగోలు చేశాడు.అయితే ఇంటికి చేరుకుని బాక్స్ ఓపెన్ చేసిన నవీన్‌కు షాక్. హెూమ్ మేడ్ అని చూపించిన తొక్కుపై అసలు ఓ కంపెనీకి చెందిన సీల్ మార్క్ వుండటంతో మోసం బయటపడింది. బయట స్టిక్కర్‌ను తీసేసినప్పటికీ, లోపల ఉన్న సీల్‌పై ముద్రను తీసేయడం మాత్రం షాప్ యజమాని మర్చిపోవడంతో నిజం బయటకు వచ్చిందోచ్చీ.బయట లభించే అదే కంపెనీ తొక్కును ఇంట్లో తయారు చేసినట్లు నటించి, భారీ ధరకు విక్రయించడం అసహ్యమని నవీన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. తనలాంటి మరెవ్వరూ మోసపోకూడదని, భారీ బోర్డులు పెట్టి కస్టమర్లను మభ్యపెడుతున్న యజమానిపై అధికారుల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

## యువత క్రీడల్లో రాణించాలి




**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జనవరి 16 :** యువత క్రీడల్లో రాణించాలని ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లోని యువత సీఎం కప్ పోటీల్లో పాల్గొని రాణించాలన్నారు. అనంతరం ఎంఈవో బండారి మధు మాట్లాడుతూ సీఎం కప్ గ్రామస్థాయి, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఉంటుందని, ఈ పోటీల్లో పాల్గొనే వారు ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజన్న, సిఆర్పిలు రవీందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుగ్రామాల సర్పంచులకు సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,జనవరి 16 :** మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్ 2003 పదోవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు నూతనంగా ఎన్నికైన ఇరుగ్రామాల సర్పంచులైన చిలివేరి విజయ విజయ్, చిట్యాల రాజారాం, ఉపసర్పంచులు కసడి తిరుపతి,మైస యమున లను శు క్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.తమవంతుగా గ్రామాలకు అన్నిరకాలుగా అభివృద్ధిలో ముందుంచాలని కోరారు.అనంతరం నూతన సంవత్సర సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేసారు.సంజీవ్, మురళి, రాజశేఖర్, మహేష్, నరేందర్,రాజేష్,రమేష్,మధుసూదన్,శ్రావణ్, డా మురళి, రాజేందర్, నాగరాజు,ఎల్లయ్య,శేఖర్,రమేష్,నవీన్,తదితరులున్నారు.

## సదర్మాట్ బ్యారేజ్ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**



రేగుంట మాటూ కాలువ మాదాపూర్ చెక్‌డ్యామ్‌తో పాటు ఇతర ఇరిగేషన్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

**ఆరోగ్య రంగం :**

మెట్పెల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన డాక్టర్లు వైద్య పరికరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కోరుట్ల ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు

**విద్యా రంగం :**

మెట్పెల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం ఉర్దూ మీడియం పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని అలాగే జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

**రోడ్లు -మౌలిక వసతులు :**

నియోజకవర్గంలోని పలు రోడ్లు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యంగా కల్లూరు బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు కోరుట్ల మెట్పెల్లి పట్టణాలకు గతంలో మంజూరైన ఽఖఫీ×ణజ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు

# పార్టీలో అందరికి ప్రాధాన్యత ఉంటుంది

**మొదటి పేజీ తరువాయి...**కార్యకర్త గౌరవాన్ని కాపాడుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల జీవితాల్లో నేరుగా మార్పు తీసుకొచ్చే విధంగా పలు చారిత్రక నిర్ణయాలు తీసుకున్నదని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, పేదలకు కొత్త రేషన్ కార్డుల. జారీ, రైతులకు రైతు భరోసా సహాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన వంటి పథకాలు ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నాయని పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం, చేయూత,ఆసరా పెన్షన్ల పునరుద్ధరణ, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్,దళిత,గృహ లక్ష్మి పథకం, అన్నపూర్ణ పథకం ద్వారా పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో కూడా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, రెండేళ్లలోనే సుమారు 59 వేల మంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంతో పాటు, గ్రూ ప్-1, గ్రూప్-2, డీఎస్సీ నియామకాలు పారదర్శకంగా నిర్వహించిందన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో లక్ష్మీ నరసింహ సంస్కృత-ఆంధ్ర కళాశాల పునఃప్రారంభం, ఎల్లంపల్లి ముంపు బాధితులకు మిగిలిన రూ.18 కోట్ల పరిహారం పంపిణీ, ధర్మపురిలో మంజూరైన డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాలు, ధర్మపురి గోదావరి సివరేజ్ పనులు ప్రారంభం కానున్నాయని వివరించారు. ఈనెల 20వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మపురి మండలానికి రానున్నారని, ఆయా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ధర్మపురి నియోజకవర్గంలో స్పష్ట మైన అభివృద్ధి, మార్పు ప్రజలకు కనబడేలా పనిచేస్తానని మంత్రి స్పష్టం చేశారు. 2027లో జరగనున్న ధర్మపురి పుష్కరాల దృష్ట్యా ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందరపు రామన్న, మాజీ కౌన్సిలర్లు అయ్యోరి వేణు గోపాల్, యూనుస్, నాయకులు స్తంభం కాడి రమేష్,పురణపు సంబమూర్తి, వీరవేణి కొమురయ్యలతో పలువురు కాంగ్రెస్ లో చేరారు. అంతకుముందు మకర సంక్రాంతి పండుగ సందర్భంగా మంత్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయం ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,మండల ఉపాధ్యక్షు డు వేముల రాజు,ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్,నాయకులు చిలుముల లక్ష్మణ్, అప్పం తిరుపతి, జె.సుమక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 4.59 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

**-నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు**
**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
**-పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 16 :**

పెద్దపల్లి పట్టంలోని ఐటీఐ కళాశాల మైదానంలో వాకర్ సౌకర్యార్థం రూ.91లక్షలతో,ఐటీఐ కళాశాలలో రూ.1.5కోట్లతో స్విమ్మింగ్ పూల్,అలాగే రూ.39లక్షలతో పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి సీసీ రోడ్లు,డ్రైనేజీలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు అనంతరం రూ. 29 లక్షలతో పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్లో వెయిటింగ్ హాల్ మరియు టాయిలెట్స్ నూతన నిర్మాణాలకు శంకుస్థాపన అనంతరం పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి మరియు తెనుగువాడలో 1.50కోట్లతో నూతన సెంటర్ లైటింగ్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పట్టణంలోని చందపల్లి 15,15,17 వార్డుల్లో 54 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.ఐటీఐ కళాశాలలో వాకింగ్ చేసే ప్రజలు మమ్మళి సంప్రదించగా వారి కోరిక మేరకు రూ. 91 లక్షలతో నూతన వాకింగ్ ట్రాక్ లైట్లతో పాటు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం సుందరంగా మారుతుందని ప్రజలందరూ అభివృద్ధిని గమనిస్తు న్నారని తెలిపారు. పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో, మహిళా పోలీస్ స్టేషన్లో, ఐటీఐ కళాశాలలో స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శు క్రవారం రోజున శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. పట్టణంలోని చందపల్లిలో మరియు పెద్దమ్మ నగర్లో రూ.1.50 కోట్లతో ప్రారంభం చేసుకోవడం జరిగిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి పట్టణంలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు.గత ప్రభుత్వం మరియు గత పాలకులు పెద్దపల్లి పట్టణాన్ని దోచుకు న్నారని అభివృద్ధిని గత పాలకులు మర్చిపోయారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారం లోకి వచ్చాక పెద్దపల్లి పట్టణాన్ని సిద్ధం సుందరంగా మారుస్తున్నారని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఎ.ఈ, ఐటీఐ కళాశాల ఉపాధ్యాయులు,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,పలు గ్రామాల సర్పంచులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చలి గుప్పిట్లో వరి సాగు

**మొదటి పేజీ తరువాయి...**

పద్ధతులు, పోషకాలు, ఉష్ణోగ్రత ప్రభావం తగ్గించే చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలి. అలాగే నాటు ఆలస్యం వల్ల నష్టం సంభవిస్తే, పంట బీమా వర్తించేలా ముందస్తు మార్గదర్శకాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. నారు ఎదగకపోవడం అనేది కేవలం ఒక వ్యవసాయ సమస్య కాదూ అది రైతు ఆశల ఎదుగుదల ఆగిపోయిన సంకేతం. చలి ప్రభావాన్ని గమనించి ఇప్పటికైనా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకుంటేనే, వరి సాగులో రైతు మళ్లీ నమ్మకంతో ముందడుగు వేయగలడన్నది క్షేత్రస్థాయి వాస్తవం.

## మేడారం జాతరకు సెలవులు ప్రకటించాలి

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 16 :** దేశంలోనే అతిపెద్ద జాతరగా పేరొందిన గిరిజన జాతర కు రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు ప్రభుత్వ కార్యాలయాలకు రెండు రోజులు అధికారికంగా సెలవులు ప్రకటించాలని పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ.. మేడారం జాతర అంటే ప్రజలకు సెంటిమెంట్ అని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబంతో సహా వెళ్లి మేడారం జాతర సందర్శిస్తారని, మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. అలాగే చాలా గ్రామాల్లో పట్టణాల్లో ఎక్కడికక్కడ సమ్మక్క సారలమ్మ జాతరలు



జరుగుతాయని అన్నారు. విశేష ప్రాధాన్యం కలిగిన మేడారం జాతరకు కేంద్రం జాతీయ హోదా ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజులు అధికారిక సెలవులు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ నేతలు పున్నం చందర్, రావుల కార్ వెంకటేష్, దావు రమేష్, సురేష్ పాల్గొన్నారు.

# మరోసారి జబ్బార్ గఫర్ ఫ్యామిలీకే ఈద్గా కమిటీ పీఠం

**-ఏకగ్రీవంగా ఎం.ఏ. అస్రార్ ఎన్నిక**

**-హర్షం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 16 :** కోరుట్ల ఈద్గా కమిటీ అధ్యక్ష పదవికి మరోసారి జబ్బార్ గఫర్ ఫ్యామిలీకి చెందిన ఎం.ఏ. అస్రార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ ఎన్నిక పట్ల పట్టణ ప్రజలు వివిధ మస్జిద్ కమిటీల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు కోరుట్ల ఈద్గా అభివృద్ధితో పాటు పట్టణంలోని అన్ని మస్జిద్ల అభివృద్ధి కోసం కుల--మత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడంలో జబ్బార్ గఫర్ ఫ్యామిలీ సేవలు అనన్యసాధారణమని పలువురు ప్రశంసించారు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం.ఏ. గఫార్ కుటుంబం సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి నడుస్తోందని ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు అండగా నిలుస్తుందని పట్టణ ప్రజలు పేర్కొన్నారు వివిధ వార్డులకు చెందిన యువత ప్రముఖ విద్యావేత్తలు వ్యాపారవేత్తలు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎం.ఏ. అస్రార్‌కు శుభాకాంక్షలు తెలిపారు రాబోయే మూడు సంవత్సరాల కాలానికి ఈద్గా కమిటీకి సేవ చేసే అవకాశం కల్పించినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు ఈ సందర్భంగా ఎం.ఏ. అస్రార్ మాట్లాడుతూ తనను మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న అన్ని మస్జిద్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో ఈద్గా ప్రాంగణం లో పలు అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్ర స్థాయిలో కోరుట్ల ఈద్గా కు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సజు కార్యదర్శి మహమ్మద్ నయీ ముద్దీన్ కోశాధికారి రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మహమ్మద్ హమీదుద్దీన్ అన్వర్ అలాగే మహమ్మద్ యూసఫ్ మహమ్మద్ చౌశ్ మహమ్మద్ ఇస్మాయిల్ మహమ్మద్ అలీ సయ్యద్ షకీల్ మహమ్మద్ జావిద్ ఖాన్ మహమ్మద్ ఫరూక్ మహమ్మద్ అన్సార్ మహమ్మద్ రషీద్ అబ్దుల్ ఖయ్యూం ఎం.ఏ.వాజిద్ ఎండి ఫైజ్ ఖాజామీయా మహమ్మద్ పాషా మహమ్మద్ రఫీ మహమ్మద్ సాబీర్ మహమ్మద్ మెహబూబ్ మహమ్మద్ నిసార్ మహమ్మద్ అబ్దుల్లా మహమ్మద్ సమీర్ సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# చలో కరీంనగర్ విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 16 :** ఈనెల 20న మంగళవారం కరీంనగర్ లో 12 గంటలకు కరీంనగర్ ఆర్ ఎమ్ ఆఫీసు వద్ద జరుగు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల అధ్యక్షుడు కంటాల రవీందర్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేయాలని ఆయన కోరారు. 2017 విశ్రాంత ఉద్యోగులకు ఎరియర్స్ ఇవ్వాలన్నారు. 2021 2025 పేస్కేలు అమలు చేసి ఎరియర్స్ ఇవ్వాలన్నారు. మెడికల్ లో సభ్యత్వం లేని వారికి సభ్యత్వం ఇవ్వాలని,సూపర్ లగ్జరీలో విశ్రాంత ఉద్యోగులకు భార్యాభర్తలతో సహా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమాన్ని సక్సెస్ కోసం సన్నద్ధ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జోనల్ అధ్యక్షుడు తోగిటి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి సుధాకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొట్లపల్లి సురేందర్ రావు,జిల్లా కార్యదర్శి కస్తూరి సత్యనారాయణ,ఉపాధ్యక్షుడు ముదుగంటి సంతోష్ రెడ్డి,జగిత్యాల డిపో అధ్యక్షుడు కటారి హరిప్రకాశ్ రావు, కార్యదర్శి జక్కని రాజేశం,కోశాధి కారి ఎమ్ఎల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**-ప్రావిడెంట్ ఫండ్ ఏర్పాటు చేయాలి**

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 16 :** కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలుతోపాటు, క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ నిర్వహణ,త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించే మల్టీ పర్పస్ శానిటేషన్ కార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు ప్రావిడెంట్ ఏర్పాటుతో పాటు ఉద్యోగ భద్రత కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పత్రికలకు ఒక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలక మండళ్లకు, తెలుగువారి ఆత్మీయ పండుగ అయిన సంక్రాంతి శుభ సందర్భాన, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.277 కోట్ల నిధులు విడుదల చేయ టం పట్ల జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రాభివృద్ధికి చేపట్టే కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాల అమలు భాధ్యత ప్రధానంగా గ్రామ పంచాయతీలపైనే ఉంటుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖలో నొక్కి చెప్పారు.దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆలోచనా విధానానికి అనుగు ణంగా,గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణతో పాటు,కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధుల కల్పన కూడా ప్రధానమని, అందులో భాగంగా ,ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒకవైపు గ్రామీణ ప్రాంతంలోని, వ్యవసాయ కూలీలకు,ఉపాధి కోరుకునే వారందరికి ఉపాధి కల్పించడంతోపాటు, నిర్మాణాత్మకంగా ఆదాయం కొరకు కూడా ఉపయోగపడు తుందన్నారు .గ్రామ స్థాయిలో చేపట్టబడే అభివృద్ధి కార్యక్రమాల కుతోడు, కేంద్ర ప్రభుత్వం ద్వారా సమకూర్చబడే కేంద్ర15 ఫైనాన్స్ , రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమకూర్చే స్టేట్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ నిధులకు తోడు,క్రయ విక్రయాలపై సమకూరే ఆదాయం,ఇతర ఏవిధమైన నిధులు అయినను, నిబంధనల మేరకు,గ్రామ పంచాయతీ లకు విడుదల చేయబడినప్పుడు మాత్రమే గ్రామాల్లో ఆశించిన అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశముంటుం దని మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.ఈ నిధులతో కూడిన అభివృద్ధికితోడు, గ్రామ పంచాయతీ విధిగా నిర్వహించ చేయవలసిన బాధ్యతలు పారిశుధ్య నిర్వహణ,డ్రైనేజీ నిర్వహణ, త్రాగునీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ కార్యక్రమాల నిర్వహణ,పర్యవేక్షణ ప్రధానంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో మల్టీ పర్పస్ వర్కర్ల పైనే ఉంటుందని అన్నారు.ఈ కార్మికులకు సంబంధించిన వేతనాలు రూ.9,500 మాత్రమేనని అన్నారు రూ..9,500తో ఆధారపడి కొనసాగుతున్న వారి భవిష్యత్తుకు సంబంధించి ప్రభుత్వంచే గాని, సంబంధిత గ్రామ పంచాయతీల నుండి గాని ఏవిధమైన ఉద్యోగ భద్రత లేకపోవడంతో అభద్రతా భావంతో జీవితం కొనసాగిస్తున్నారని వివరించారు .దేశాభివృద్ధికి ఆధారమైన గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధుల విడుదలకుతోడు,ప్రభుత్వ కార్యక్రమాలు, గ్రామ పంచాయతీల బాధ్యతలు నెరవేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు భవిష్యత్ భరోసా కోసం ప్రాదిడెంట్ ఫండ్ ఏర్పాటు చేయటంతోపాటు ఉద్యోగభద్రత కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పిఎచ్‌సి సెంటర్ ఆకస్మిక తనిఖీ



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జనవరి 16 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా, సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి పరిసరాలను పేషెంట్లకు అందుతున్న సేవల ను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు యోగ గురించి తెలియ పరచాలని వారితో యోగా చేయించాలని తెలిపారు. రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్య క్రమంలో డిపిఓ రవిందర్,డా, సమీన,డా,మౌనిక, ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది విజయ, నజియా,శ్రీనివాస్,చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## 5లక్షల ఎల్‌ఓసిని అందించిన జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 16 :** రాయికల్ అల్లీపూర్ గ్రామానికి చెందిన మల్యాల బాలయ్య కు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెదడు, నడుముకి సంబందించిన శస్త్ర చికిత్స జరుపుటకు ఆర్థికంగాచికిత్స చేపించుకునే స్థోమత లేని కారణంగా 2 లక్షల 50 వేలు,మైతాపూర్ గ్రామానికి చెందిన జంగం రాజుకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెదడు సంబంధ శస్త్ర చికిత్స జరుగగా 2 లక్షల 50 వేలు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అందించారు.వైద్యం కోసం ఎల్ఓసి ద్వారా ఆర్థిక సాయానికి భరోసా ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంబారి గౌతమి వెంకటేష్, తలారి నాగమణి రాజేష్, తంగేళ్ల రమేష్, గంగారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి



**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 16 :** పద్మశాలీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలఅబశ్రీశ్రీని మాజీ మున్సిపల్ చైర్మన్ లు మోర హన్మాండ్లు, భోగ శ్రావణి అన్నారు.శుక్రవారం రాయికల్ పోపా ఆధ్వర్యంలో పద్మశాలి సేవా సంఘం లో 2026 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్, రాయికల్ మండల పోపా సంఘం అధ్యక్షులు దాసరి రామస్వామి,పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,మండల అధ్యక్షులు గాజంగి అశోక్,మండల ప్రధానకార్యదర్శి దాసరి గంగాధర్, కోశాధికారి ఆడెపు నరసయ్య,పోపా ప్రధాన కార్యదర్శి సిరిపురం మహేష్, కోశాధికారి దాసరి కృష్ణ హరి,మహిళ ఉపాధ్యక్షురాలు మాచర్ల స్వప్న,సంయుక్త కార్యదర్శి సింగని రాందాస్,ప్రచార కార్యదర్శి ఉష కోలా రాము,కార్యవర్గ సభ్యులు కడకుంట్ల జగదీశ్వర్,యూత్ అధ్యక్షులు సామల్ల సతీష్,మహిళా సంఘం కార్యదర్శి కస్తూరి కృష్ణవేణి,సభ్యులు చిలివేరి విజయ్,కస్తూరి శివానందం,కడకుంట్ల అభయ్ రాజ్,తాటిపాముల శ్యాంసుందర్,రమేష్,సామల రాజ్ కిరణ్,సింగని నరేష్,ఉడుత రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జాగో, జనవరి 16 :** సీఎం సహాయనిధి నిరుపేదలకు అండగా నిలుస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మోతెరోడ్డులో గల పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 41 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.16లక్షల 8వేల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం అంతర్గాం గ్రామానికి చెందిన మహంకాళి అశ్విని మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ప్రభుత్వం నుండి మంజూరు చేయించిన రూ.3లక్షల ఎల్వోసిని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్, కార్పోరేట్ ఆస్పత్రుల్లో శస్త్ర చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్నామన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, నాయకులు గోలి శ్రీనివాస్, ఎల్లారెడ్డి, బాలే శంకర్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ రాష్ట్ర అధ్యక్షునికి శుభాకాంక్షల వెల్లువ





**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జనవరి 16 :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన వోడ్నాల రాజశేఖరు శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.భోగ శ్రావణి, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు బోయినిపల్లి ప్రసాదావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్, రాష్ట్ర బాధ్యులు అయిల్నేని నరేందర్ రావు, బోనగిరి దేవయ్య, జిల్లా బాధ్యులు దండే గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయండి

**-ఎస్సై ఉదయ్ కుమార్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 16 :** ప్రభుత్వ ఆదేశానుసారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబారిపేట గ్రామంలో "అరైవ్ అలైవ అవగాహన కార్యక్రమం ఎస్సైఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజలకు రోడ్డు భద్రత నియమాలను తెలిపారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డిఎస్పీ రఘు చందర్,ధర్మపురి సీఐ రాంనర్సింహా రెడ్డి ఆధ్వర్యం లోపోలీస్ స్టేషన్ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత నియమాలుప్రతిఒక్కరు పాటించి సురక్షిత ప్రయాణంచేయాల ని,వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనం నడుపరాదని, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. కార్యక్ర మంలో గ్రామ ప్రజలు, వెల్గటూర్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపిని బొంద పెట్టుడు ఖాయం



**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 16 :**

కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి ని ప్రజలంతా బొంద పెట్టుడు పెట్టుడు ఖాయమని తేలిపోయిందని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి శక్తిని పెంచుదామని పిలుపునిచ్చారు.శుక్రవారం కొత్తపెల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో రేకుర్తి నుంచి బీఆర్ఎస్ నాయకుడు నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి రాజేందర్ రావు కండువాలు కప్పారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ రేకుర్తి డివిజన్ తో పాటు పరిసర ప్రాంతాల్లో ఐదారు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అయిందని తెలిపారు. నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ రోజు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అభినందనీయమని చెప్పారు. కలిసికట్టుగా అందరం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తిని పెంచుతామని పేర్కొన్నారు. దీంతో పాటు కరీంనగర్ కావలసిన ఫండ్స్ సౌకర్యాలు తెచ్చుకుందామని ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించుకుందామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా కలిసి మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నందెల్లి ప్రకాష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జగపతిరావు తనయుడు వెలిచాల రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాజేందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నగరపాలక సంస్థపై జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ బిజెపి కి గట్టి బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ రాజేందర్రావుకి అసెంబ్లీ ఇన్చార్జి నియమించడం ద్వారా నూతన ఉత్సాహం నెలకొందన్నారు.. ఈ కార్యక్రమంలో వందలాది మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభక్త మార్కండేయ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 16 :** బుగ్గారం మండల కేంద్రంలోని నిర్వహించనున్న శ్రీభక్త మార్కండేయ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ బుగ్గారం మండల పద్మశాలి సేవా సంఘ నాయకులు, సభ్యులు శుక్రవారం జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బుడారపు పరమేశ్వర్, కార్యవర్గ సభ్యులు మామిడాల శ్రీనివాస్, బుదారపు చంద్రయ్య, ఎలిగేటి మోహన్, నడిమెట్ల తిరుపతి, పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు బండారి మహేష్ మరియు కార్యవర్గ సభ్యులు బంక రాజ్కుమార్, జక్కుల సుధాకర్, చెట్పెల్లి రాజనర్సు, మామిడాల బాలరాజు, కస్తూరి విజయ్, బొద్దుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తపస్ రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 16 :** జగిత్యాల పట్టణానికి చెందిన నోడ్నాల రాజశేఖర్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా,శుక్రవారం ఆయనను జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్, జంగిలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేకరి,బీర్పూర్, జనవరి 16 :** బీర్పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల పోస్టర్ ను శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల కు హాజరు కావాలని కోరుతూ ఆలయ కమిటి సభ్యులు, అర్చకులు ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రికను అందించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ రామచంద్రరావు,ఆలయ చైర్మన్ శ్రీనివాస్, సర్పంచులు హరీష్, సృజన సుశీన్,శ్రీలత రాజు కుమార్,మారుతి,వినోదా లక్ష్మణ్ సీనియర్ నాయకులు, నారసక రమేష్, మహిపాల్ రెడ్డి,శ్రీనివాస్రావు,గంగాధర్,అరుణ్, ఈఓ శ్రీనివాస్,ఉప సర్పంచ్ జితేందర్,ఆలయ కమిటీ సభ్యులు యశోద రమేష్, గుమ్మడి రమేష్,సురేందర్,సత్యనారాయణ,లక్ష్మణ్,సతీష్,జగన్,సత్యం,జూనియర్ అసిస్టెంట్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జనవరి 16 :** ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ సతీష్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తామని, ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని ఏఈ సతీష్ కోరారు.

# సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్‌కు11 అవార్డులు

**చురకలు ప్రతిని కమాన్‌పూర్ జనవరి 16 :** రామగిరి మండలంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీకి 11 అవార్డులు వచ్చినట్లు క్లబ్ సభ్యులు, దాతల సహకారంతోనే ఈ విజయం సాధించినట్లు అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ తెలిపారు.లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్--8 ఆధ్వర్యంలో బొంతకుంటపల్లి లోని ఫోటో ఫామ్ -- విజయ ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి హోస్ట్ క్లబ్‌గా రీజియన్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రీజియన్ చైర్‌పర్సన్ లయన్ రేకులపల్లి శశాంక అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ "ఆర్ట్ ఆఫ్ పేరెంటింగు అంశంపై లయన్స్ కుటుంబాలు మరియు పిల్లల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించి, పిల్లలను ఇతరులతో పోల్చకూడదని,




విలువలు నేర్పాలని, భోజనం సమయంలో టీవీ చూడకూడదని, బెడ్‌రూమ్‌లో సెల్‌ఫోన్ వాడకూడదని సూచించారు.అనంతరం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ 114 సేవా కార్యక్రమాల ద్వారా సుమారు 7,000 మందికి సేవలు అందించి, రీజియన్‌లోని 7 క్లబ్బులలో రెండవ ఉత్తమ క్లబ్‌గా నిలిచి 2వ బెస్ట్ క్లబ్ ఆఫ్ ది రీజియన్ అవార్డు గెలుచుకుంది. క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్‌కు ఉత్తమ అధ్యక్షుడు, కార్యదర్శి లయన్ అబ్బు కేశవ రెడ్డికి ఉత్తమ కార్యదర్శి అవార్డులు లభించాయి.క్లబ్‌కు మొత్తం 11 కేటగిరీలలో అవార్డులు లభించాయి. వాటిలో ఉత్తమ అవసర ఆధారిత సేవా కార్యక్రమాలు, ఉత్తమ పర్యావరణ కార్యక్రమాలు, ఉత్తమ ప్రతిష్టా నిర్మాణ కార్యక్రమాలు మొదటి బహుమతులు కాగా, ఉత్తమ విజన్ కార్యక్రమాలు, ఉత్తమ బాల క్యాన్సర్ సేవా కార్యక్రమాలు, ఉత్తమ లయన్స్ క్లబ్, ఉత్తమ క్లబ్ కార్యదర్శి రెండవ బహుమతులు సాధించాయి. అలాగే ఉత్తమ మధుమేహ శిబిరం, యువజన కార్యక్రమాలు, ఉత్తమ క్లబ్ అధ్యక్షుడు, ఉత్తమ ఆకలి నివారణ కార్యక్రమాలు మూడవ బహుమతులను ముఖ్య అధితి మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ రీజినల్ చైర్మన్ శశాంక,జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు గారి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.అనంతరం క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ ఈ విజయానికి ప్రధాన కారణం క్లబ్ సభ్యులు, దాతల సహకారమేనని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల కోసం ముందుండి సేవలందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, గుండ శ్రీనివాస్, సభ్యులు మేకల గణేష్, బేరి కుమార్, జంగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లాండ్‌లో పట్టా పొందిన విద్యార్థికి సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 16 :** పాలకుర్తి మండలం జీడి నగర్ నగర్ కు చెందిన చింతకింది కిరణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు.జీడి నగర్ గ్రామ పంచాయతీ బీసీ కాలనీ చెందిన చింతకింది కిరణ్ కుమార్ పంజాబ్ లవ్లి ప్రొఫెషనల్ యూనివర్సిటీలో మాజీ ప్రధాని మేరీఎలిజిబెత్ ట్రస్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా జీడినగర్ గ్రామ పంచాయతీ నాల్గవ వార్డు సభ్యులు కాంకటి శ్రీనివాస్.కన్నాల మాజీ ఉప సర్పంచ్ పుట్ట రంజిత్ బండారి రాజు, దాసరి సాగర్ దేగల సంతోష్,బైరి రాజేశం వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కంకటి శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రమశిక్షణ మరియు పట్టుదలతో శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన చింతకింది కిరణ్ కుమార్ నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. వారికృషి సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.



చింతకింది కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. తన ఎదుగుదలకు సహకరించిన తల్లిదండ్రులకు, గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిదని ఆనందం వ్యక్తం చేశారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో తగు న్యాయం చేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 16 :** రామగుండం, పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రధానంగా పెద్దపల్లి జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు అరెస్టుల విషయంలో కిందిస్థాయి పోలీసు అధికారులు అతి ఉత్సాహంతో నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని బాధితులకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు రామగుండం పోలీస్ కమిషనర్,ను, కలిసి వినతిపత్రం అందజేశారు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి జిల్లాలో అనేక మండలాలలో పెద్దపెల్లి గోదావరిఖని , 8 ఇంక్లైన్ కాలనీ,సుల్తానాబాద్, లాంటి ప్రధాన పోలీస్ స్టేషన్ ల పరిధిలో, ఇతర కులాల వారు ఎస్సీ ఎస్టీలను కులం పేరుతో దూషించి కొట్టిన తిట్టిన, ఆయా స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని కాలయాపన చేస్తున్నారని, రామగుండం పోలీస్



కమిషనర్ అంబర్ కిషోర్, జ దృష్టికి తీసుకువచ్చారు ఎస్సీ ఎస్టీలు తమకు న్యాయం చేయాలని ఆయా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేస్తే మూడు నాలుగు రోజుల తర్వాత కేసు ఫైల్ చేస్తూ, ఎవరిపై అయితే ఫిర్యాదు చేశారో కులం పేరుతో తిట్టి కొట్టి దూషించిన వారికి కొంతమంది పోలీసు అధికారులు బాధించే వారికి అండగా ఉంటూ, వారి తోటి పోలీసులే కౌంటర్ కేసులు వేయిస్తున్నారని, సీపీకి వివరించారు, పెద్దపల్లి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, సీపీకి విజ్ఞప్తి చేశారు చట్ట ప్రకారం, బాధితులకు న్యాయం జరగాలని, బాధించే వారి పట్ల పోలీసు అధికారులు చూపిస్తున్న ఉదాసీనతపై చర్యలు తీసుకోవాలని కోరారు,, రామగుండం పోలీస్ కమిషనర్ ను కలిసిన వారిలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకరయ్య, కాళేశ్వరం జోన్ అధ్యక్షులు, బచ్చలి రాజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, అరికిల్ల రామలక్ష్మి, బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కనకం గణేష్, దళిత నాయకులు విష్ణు తదితరులు ఉన్నారు

## శివపరశక్తి పీఠంను దర్శించుకున్న రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ కొండా రమేష్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 16 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని శివపరాశక్తి పీఠంను రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ కొండా రమేష్‌గౌడ్ శుక్రవారం దర్శించుకున్నారు.రమేష్‌తో పాటు మిత్ర బృందం అంజద్,ప్రవీణ్ రెడ్డి,దేవయ్య బాలయ్య,వెంకటరెడ్డిలు దర్శనం అనంతరం శివుడికి అభిషేకాలు చేశారు.శివపరాశక్తి పీటాదిపతులు మనోహర్ రాజు వారికి ఆశీర్వాచనాలు అందజేశారు. అనంతరం శివుడి చిత్రపటం అందచేసి సత్కరించారు.



## సీనియర్ జర్నలిస్టుకు కుటుంబ సభ్యుల సన్మానం





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 16 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టును ఆయన అన్నయ్య హబీబ్ ఖాన్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.రామగిరి మండలం లోన్ కేసారంలోని మంజూర్ గెస్ట్ హౌస్ వద్ద కుటుంబ సభ్యులంతా సమ్మేళనం చేసుకొని చామంతి భోజనాలు చేశారు.అనంతరం పత్రికా రంగంలో 30 సంవత్సరాలు జబ్బార్‌ఖాన్ పత్రికా రంగంలో పూర్తి చేసుకోవడంతో మాజీ సర్పంచ్ మంజూర్ గెస్ట్ హౌస్‌లో ఘనంగా సన్మానించారు.ఆయనను శాలువతో సత్కరించి స్వీట్ తినిపించారు.సందర్భంగా జబ్బార్‌ఖాన్ ధన్యవాదాలు తెలిపారు.మొహమ్మద్ సలీం,ఎండి అఫ్జల్ బాబా,ఎండి అజీజ్ ఖాన్,అఖిల్ అలీ,ముస్తఫా ఖాన్,ఎండి అసలం ఖాన్,సయ్యద్ అయాన్,అహ్మద్ ఖాన్,ముజాహిద్ ఖాన్ ఎండి అష్రఫ్ ఖాన్ ,ఎండి అలీమ్ తోపాటు కుటుంబ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామంలో చెత్తాచెదారం లేకుండా చూడాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 16 :** గ్రామంలో చెత్తాచెదారం లేకుండా చూడాలి అని గ్రామపంచాయతీ సిబ్బందిని సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామంలో మురికి కాలువల చెత్త పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు మురికి కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా తమ ఇండ్ల వద్ద పెట్టుకొని ట్రాక్టర్ వచ్చిన సమయంలో వేయాలని సూచించారు. తమ ఇండ్ల పరిసరాల్లో చెత్త లేకుండా చూసుకోవాలని అలాగే ఇండ్ల వద్ద మురికినీలు నిలవకుండా చూసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బంది సైతం ఎప్పటికప్పుడు గ్రామంలో మురికి కాలువల శుభ్రపరచాలని పేర్కొన్నారు. ఆమె వెంట గ్రామ కార్యదర్శి సూది రెడ్డి ప్రవళిక ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు**
**-రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు**




**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 16 :** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమనిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం రాజపల్లిలో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఎం వి ఐ కంచి వేణు ఆధ్వర్యంలో సురక్ష గ్రామ ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎం వి ఐ కంచి వేణు మాట్లాడుతూ.. గ్రామాల్లో రహదారి ప్రమాదాలను తగ్గించి, ప్రజల్లో అవగాహన కల్పించడానికి “సురక్షిత గ్రామ ప్రచార నమూనా ప్రాంతాల్లో నివహిస్తున్నామని తెలిపారు. 100% హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగాన్ని ప్రోత్సహించడం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన, మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టడంపై ప్రజలకు అవగాహనా కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామం ప్రవేశ ద్వారం వద్ద ముఖ్యమైన కూడళ్లలో “వేగ పరిమితి” అంశంపై, “హెల్మెట్ ధరించండి” వంటి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అయన కోరారు. రాత్రి వేళ ప్రయాణం సమయంలో ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లకు తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అంటించాలని తద్వారా వెనుక నుంచి వచ్చే వాహనాలకు అవి కనిపిస్తాయని అయన అన్నారు. రహదారి ఆక్రమణలు, రహదారులపై ధాన్యం ఆరబోయడం, పశువులను కట్టేయడం వంటివి చేయకూడదని అయన సూచించారు. రోడ్డు మలుపుల వద్ద జాగ్రత్తగా ఉండాలని, గ్రామాల్లోని ఇరుకైన మలుపుల వద్ద వేగాన్ని తగ్గించి, హారన్ ఉపయోగించాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని అయన విజ్ఞప్తి చేసారు. దేశంలో గత ఏడాది రూ. 4.80 లక్షల ప్రమాదాలు జరిగాయని, ఇందులో 1.70 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని, ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల్లో సుమారు 20 మంది మృతిచెందుతున్నారని వివరించారు. జిల్లాలో గత ఏడాది 268 ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాల్లో మొదట బాధితులు డ్రైవర్లేననీ, ప్రతి డ్రైవర్ రోజు వాహన భద్రత ప్రతిజ్ఞ చేసి ఇంటి నుంచి బయటకు వెళ్లాలని సూచించారు. తమ కుటుంబ, పిల్లల బాధ్యతను గుర్తుపెట్టుకొని జాగ్రతగా వెళ్లాలన్నారు. రోడ్డు ప్రమాదంతో డ్రైవర్ తోపాటు ఎదుటివారి జీవితా లు ఇబ్బందుల్లో పడతాయని తెలిపారు. అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు. ప్రయాణికులతో మర్యాదగా ఉండాలని, డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు ఫోన్ వాడొద్దని, డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి డ్రైవర్ ఫోన్ వినియోగించవద్దని ఎం వి ఐ కంచి వేణు సూచించారు. అపరిచిత డ్రైవర్లు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్కూల్ ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి విద్యా ర్థులను తరలించవద్దన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. యూత్ నాయకులు వినయ్, సాయి చందు, అజయ్, రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తులు నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**-ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి, కరీంనగర్, జనవరి, 16 :** రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లు తొమ్మిది సంవత్సరాల నుండి ఒకటే ప్రాంతంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు ఇతర ప్రాంతాలకు వెంటనే బదిలీలు చేపట్టాలని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు కు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ వాణిజ్య పనుల శాఖలో జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్లుగా సీనియర్ అసిస్టెంట్లకు ఏ సి టి ఓ గా వెంటనే ప్రమోషన్లు కల్పించాలని కమిషనర్ ఎం రఘునందన్ రావు కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఏ సి టి ఓ నుండి డి సి టి ఓ గా ప్రమోషన్లు కల్పించిన అన్ని ఖాళీలలో వెంటనే సీనియర్ అసిస్టెంట్లకు ఏ సి టి ఓ ప్రమోషన్ వెంటనే ఇవ్వాలని మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. నూతనముగా కాలేశ్వరం జోన్లో నూతనముగా వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయాన్ని వెంటనే స్థాపించాలని అలాగే ప్రభుత్వ ఖజానాకు ఖమ్మం జిల్లాలో ఎక్కువ రెవెన్యూ వస్తున్న ఈ ప్రాంతంలో జాయింట్ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాన్ని వెంటనే మంజూరు చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు వాణిజ్య పన్నుల మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న 50 సంవత్సరాలు పైగా ఉన్న వయసు ఉన్న ఉద్యోగులకు బిపి షుగర్ హార్ట్ ఎటాక్ కిడ్నీల ప్రాబ్లం మరియు క్యాన్సర్ ఇలాంటి వ్యాధులు ఉన్న ఉద్యోగులకు కోరుకున్న ప్రాంతాలలో డిప్టేషన్ వారికి వేసి ఆ ఉద్యోగులకు న్యాయం చేకూర్చాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావుకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు వాణిజ్య పన్నుల శాఖలో ఏ కమిషనర్ కూడా చేయనటువంటి పనులు ఇప్పుడు ఉన్న తెలంగాణ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు ఉద్యోగులకు మేలు చేస్తున్నారు. ఇలాంటి అధికారి వాణిజ్య పన్నుల శాఖకు రావటం పానిద్య పనుల శాఖ ఉద్యోగుల అదృష్టమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. ఏ ఉద్యోగి తన సమస్య వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్ళిన వెంటనే ఆ సమస్యల పరిష్కారం కొరకు ఎంతో కృషి చేస్తున్న వ్యక్తి వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

# బూత్ స్థాయే బీజేపీకి బలమైన పునాది



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 16 :** వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ అధ్వర్యంలో బూత్ నిర్మాణ్ అభియాన్-మండల కార్యశాల” సమావేశంలో జిల్లా బూత్ నిర్మాణ అభియాన్ కో కన్వీనర్ నరసింహ రాజు మాట్లాడుతూ బూత్ స్థాయే బీజేపీకి బలమైన పునాది. ప్రతి నాయకుడు ముందుగా తమ తమ బూత్‌లను పటిష్టం చేయాలి. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలనీ కోరారు. బలమైన బూత్‌లు బలమైన పార్టీని నిర్మిస్తాయి. కాబట్టి ప్రతి బూత్ కమిటీ సమగ్ర ఓటరు డేటా, నిరంతర ప్రచారంపోలింగ్ రోజుకు పూర్తి స్థాయి సంసిద్ధతను కలిగి ఉండాలి. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. స్థానిక సమస్యల పై దృష్టి సారించి ప్రజల పక్షాన నిరంతరం పనిచేయాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ గొడుగు వినోద్‌కుమార్ బూత్ నిర్మాణ్ మండల కన్వీనర్ ముత్యాల రవీందర్, దాసరి భాస్కర్, బొంగోని ఎల్లా గౌడ్, నల్లగొని రమేష్ గౌడ్, దేవల్ రెడ్డి, పర్లపెల్లి స్వామి, రమణారెడ్డి, సమ్మయ్య, దామోదర్, పత్తి శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వరరావు, సిలివేరు రాజు సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమ్మక్క సారమ్మల వద్ద ఫ్లోరింగ్ పనులు ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 16 :** కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో శ్రీ సమ్మక్క సారమ్మ గద్దల వద్ద ఫ్లోరింగ్ పనులను స్థానిక సర్పంచ్ జంగిలి పోచాలు, జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్ పనులను ప్రారంభించారు. ఈనెల 27 నుండి ప్రారంభమయ్య శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల మరి ప్రాంగణంలో సిమెంటుతో పూర్తి స్థాయిలో ఫ్లోరింగ్ చేశారు. శుక్రవారం బోరింగ్ పనులు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యులు బొడ్డు రవి, దమెర దేవయ్య, వైస్ చైర్మన్ జంగిలి కనకయ్య, అరిసె ఎల్లయ్య, బోయిని బాలు, పిడుగు స్వామి, దండే పెద్ద సదయ్య, దండే కనుక రత్నం, వడ్లకొండ శ్రీనివాస్, వడ్లకొండ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, జనవరి 16 :** మృతురాలి కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఓల్డ్ అంబేద్కర్ నగర్‌కు చెందిన చిప్పకుర్తి నర్సయ్య తల్లి ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు, వార్డ్ సభ్యులు మేరుగు కుమార్, పచ్చునూరి రాజుకుమార్, చారి, మాదాసు విజయ్, లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సామాజిక కార్యకర్త దుంపెన రమేష్‌కు అవార్డు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 16 :** వరంగల్ ప్రెస్ క్లబ్ లో తదీ 25-01-2026 ఆదివారం రోజున స్వామి వివేకానంద సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ స్ఫూర్తి తెలుగు ఇండియన్ ఐకాన్ పురస్కారం అందుకోనున్నారు. పర్యావరణ ప్రేమికుడు దుంపెను రమేష్ 2011 నుండి మొక్కల పంపిణీ చేస్తున్నారు. పర్యావరణ రంగంలో విశిష్టమైన కృషిచేసి నందుకు అభినందిస్తూ ఆయనకు 12వ అవార్డు ఇస్తున్నారు. నిరంతరంగా ఇప్పటివరకు మొక్కల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది అందరూ మొక్కలు నాటాలని కాలుష్య నివారణ జరపాలని అందరిని సామాజిక కార్యకర్త దుంపేన రమేష్ కోరుతున్నారు.

## ఓటరు లిస్టుల తుది జాబితా విడుదల



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 16 :** మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హుజురాబాద్ మున్సిపాలిటీలో 30 వార్డులకు సంబంధించి 60 పోలింగ్ బూతుల వారిగా ఓటరు లిస్టుల తుది జాబితాను మున్సిపల్ కమిషనర్ కె సమ్మయ్య శుక్రవారం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టి.పి.ఓ. అభినవ్, టి.పి.ఎస్.ఎన్. అశ్వినీ గాంధీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి విచ్ఛిన్నకర రాజకీయాలు అడ్డుకుందాం

**-సిపిఐకి వందేళ్ల ఘనమైన చరిత్ర**
**-ఈ నెల 18న ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయండి**
**-సిపిఐ సీనియర్ నేత మర్రి వెంకటస్వామి**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 16 :** భారత రాజ్యాంగాన్ని మార్చి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను ఐక్యంగా అడ్డుకోవాలని సిపిఐ సీనియర్ నాయకులు మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. శుక్ర వారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హక్కుల కోసం పోరాడే వారిని,నీతి నిజాయితీ గల వ్యక్తులను బిజెపి'అర్బన్ నక్సలైట్ల' పేరుతో అక్రమంగా జైళ్లలో పెడు తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల హామీలు రూ.15 లక్షల నగదు జమ, రైతు ఆదాయం రెట్టింపు, ఏటా రెండు కోట్ల ఉద్యోగాల ఊసే లేదని ధ్వజమెత్తారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి అధికారాన్ని బీజేపీ నేతలు కాపాడుకుంటున్నారని ఆరోపించారు. 1925లో ఆవిర్భవించిన సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకోవడం గర్వకారణమని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వేలాది మంది ప్రాణత్యాగంతో విముక్తి కల్పించిన చరిత్ర సిపిఐ దని అన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత ఈ పార్టీకి దక్కుతుందన్నారు. నాగార్జునసాగర్, శ్రీరామ్ సాగర్,సీతారామ వంటి ప్రాజెక్టుల సాధనలో సిపిఐ అలుపెరగని పోరాటం చేసిందని ఆయన గుర్తు చేశారు.

**ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయండి : మర్రి**

సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ నేత మర్రి వెంకటస్వామి కోరారు. ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉండి, కొత్త రాజకీయ శక్తులతో కలిసి పనిచేయడం దేశ భవిష్యత్తుకు శుభపరిణామమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంది రవీందర్ రెడ్డి, హుజురాబాద్ టౌన్ అధ్యక్షులు గరిగ రాములు,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి,నాయకులు రోషిత్,అనిల్,అఖిల్,సంధ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ సిపి పై రాజకీయ ఒత్తిడి తగదు

**-ప్రజా మిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 16 :** కరీంనగర్ సిపి పై రాజకీయ ఒత్తిడి తగదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ప్రజామిత్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ఒక సబ్ ఇన్స్పెక్టర్ పై కరీంనగర్ సిపి గారికి ఫిర్యాదు రావడం వలన ఆ ఎస్సై ను డిపార్ట్మెంట్‌కు అటాచ్‌చేసి వేకెన్సీ రిజర్వు లో పెట్టడం జరిగిందని అన్నారు. ఇట్టి విషయమై ఒక ఎమ్మెల్యే సీపీ పై ఒత్తడి తీసుకురావడం తదుపరి ఒక మంత్రితో కూడా ఒత్తిడి తీసుకు రావడం వలన సి.పి. ఇట్టి విషయంలో లోతుగా దర్యాప్తు జరిపించి ఇట్టి ఎస్సైని సస్పెండ్ చేయ దం,ఇది అన్ని పత్రికల్లో ప్రధాన శీర్షిక ల్లో రావడం జరిగిందన్నారు. జనరల్‌గా పోలీస్ డిపార్ట్మెంట్‌లో,రెవిన్యూ డిపార్ట్ మెంట్‌లో ఏదైనా కిందిస్థాయి అధికారి పై ఫిర్యాదులు వచ్చినప్పుడు,సిపి, కలెక్టర్‌లు కింది స్థాయి అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. అప్పుడే ఆ డిపార్ట్ మెంట్‌కు సంబంధించిన అధికారులు క్రమశిక్షణతో పని చేయడం జరుగుతుం దని, లేనియెడల కలెక్టర్, పోలీస్ కమిషనర్‌ల వ్యవస్థ కూలిపోవడం జరుగుతుందని,అప్పుడు అది ప్రభుత్వం యొక్క మను గడకు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఇట్టి చర్యలు ప్రతిపక్ష పార్టీలకు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తు చూప దానికి ఆయుధం ఇచ్చినట్లు అవుతుం దని,ఇది ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత కు దారితీస్తుందన్నారు. కనుక ప్రభుత్వం లో ఉన్నవారు ఇట్టి విషయంలో తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మనవి చేశారు.

## డి,డి,ఎన్ రాష్ట్ర అధ్యక్షునిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 16 :** రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ పై వ్యాఖ్యలు చేసిన నిట్టూరి సతీష్ శర్మ ఒళ్ళు దగ్గర పెట్టు కొని మాట్లాడాలని,రాష్ట్ర అధ్యక్షునిపై ఇష్టానుసారం మాట్లాడడం సరికాదని ముందు తను నిర్వహిస్తున్న దేవాల యాలను సక్రమంగా నిర్వహిస్తూ అర్చ కులతో సమైక్యంగా ఉండాలని లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఎదు ర్కోవాల్సి వస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు బీటుకూరి గోపాల చారి హెచ్చరించారు. ఎల్లారెడ్డిపేట మండల ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ధూప దీప నైవేద్య అర్చకుడు నిట్టూరి సతీష్ శర్మ చేసిన వ్యాఖ్యలపై ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు గొంగళ్ళ ఉమా శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరింగంటి పురుషోత్తమాచారి,మండల ఉపాధ్యక్షులు నవీన్ కుమారాచార్య,అర్చక బృందం రాష్ట్ర అధ్యక్షుడు పై చేసిన ఆరోపణలు మీ వద్ద ఆధారాలు ఉంటే నిరూపించు కోవాలని లేనిపక్షంలో బహిరంగ క్షమా పణ చెప్పాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులపై ఆరోపణలు మానుకో వాలని,గౌరవ ప్రదమైన అర్చకవృత్తిలో ఉండి ఇది మీకు తగదనిసతీష్‌శర్మకు సూచించారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి బారి చేరికలు



**-ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఎండీ అయూబ్ సమక్షంలో చేరికలు**

**చురకలు ప్రతినిధి,వరంగల్ జనవరి 16 :** వరంగల్ నగరంలోని ఏనుమాముల బాలాజీ నగర్ లో వర్దన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ అయూబ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు నేడు అధికారికంగా కాం గ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ..ప్రజా సంక్షేమం,సామాజిక న్యాయం,అభి వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న కాం గ్రెస్ పార్టీ విధానాలపై విశ్వాసంతోనే బీఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతు న్నారని, ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీని విడిచిపెట్టి కాంగ్రెస్ లోకి వస్తున్న ప్రతి కార్యకర్తకు హృదయ పూర్వక స్వాగతం తెలియజేశారు. భవి ష్యత్తులో ఏనుమాముల బాలాజీ నగర్ లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో కొత్తగా చేరిన కార్యకర్తలు కీలక పాత్ర పోషి స్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇంతియాజ్, పురాణం రవి,కడెం కుమార్,పస్తాం శంకర్,పత్రి రాజేష్ మరియు ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## వైద్యాధికారిణికి సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 16 :** మెట్ పల్లి మండలంలోని వేంపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిగా డా.తాటిపర్తి శివాని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.నాగార్జున,ఏఎన్ఎం సువర్ణ,ఆశా కార్యకర్తలు దీప,లక్ష్మి, వార్డుమెంబర్ చంద్రచారి,దశకంఠ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువకులు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 16 :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ 21వ వార్డుకు చెందిన నబితో పాటు సుమారు 25మంది యువకులు బీఆర్ఎస్‌పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతా నికి యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని యువత అందరూ కలిసి పార్టీని మరింత బలపర్చాలని ఆయన పిలుపు నిచ్చారు పార్టీలో చేరిన యువకులను పార్టీ శాలువాతో సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 16 :** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఆ సంఘ భవనంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శు క్రవారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామ సర్పంచిగా గెలుపొందిన ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ని ఉపసర్పంచిగా గెలుపొందిన అడ్వకేట్ కొండాపురం వెంకట్ రెడ్డిని ఎల్లారెడ్డిపేట ఉపసర్పంచిగా గెలుపొందిన బంధారపు బాల్రెడ్డి నారాయణపురం ఉపసర్పంచ్ మోతే మధుసూదన్ రెడ్డి లతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లాలో గెలుపొందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి మాజీ జెడ్పిటిసి పూర్వాణి లింగారెడ్డి, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధి ముత్యాలశ్రీనివాస్ రెడ్డి,మల్లారెడ్డి దేవా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరికాయ కొట్టిన...ఆ గౌరవం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

**-గ్రామాల అభివృద్ధికి 277 కోట్ల నిధుల విడుదల**
**-ఉచిత విద్యుత్తు ఘనత వైయస్ఆర్ దే**
**-పది ఏండ్లు రాజ్యమేలిన ఒక్క ఇల్లు కట్టలేదని**
**ఏ పార్టీ అనేది కాదు... అభివృద్ధి అనేది పౌర హక్కు**
**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 16 :** పదేళ్లు రాజ్యం చేశారు కదా ఒక్క ఇల్లు కూడా కట్టలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లకు కొబ్బరికాయ కొట్టినంత మాత్రాన ఆ గౌరవం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.గురువారం రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను మాజీమంత్రి జీవన్ రెడ్డి ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అర్హులైన నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు అందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. కరీంనగర్లో జరిగిన సమావేశంలో తనకు మొదటి ప్రాధాన్యంగా మాట్లాడేందుకు అవకాశం కల్పించిన కేసీఆర్ కు బోర్నపల్లి బ్రిడ్జ్ మంజూరు చేయాలని సూచించడంతో వెంటనే 70 కోట్ల నిధులు మంజూరు చేశారని అంత మాత్రాన నేను పార్టీ మారలేదన్నారు. పార్టీలు ఏదైనా అభివృద్ధి అనేది పౌర హక్కుగా భావించాలన్నారు. టిఆర్ఎస్ 10 ఏళ్లు అధికారంలో ఉన్న ప్రజల సమస్యను పట్టించుకోలేదని పదేండ్ల ప్రజల నిరీక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి అర్హులైన అందరికీ ఉచిత రేషన్ కార్డు, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం,సన్న బియ్యం, సబ్సిడీ సిలిండర్ లాంటి పథకాలను అందించి అందించి అదుకుందన్నారు .రైతంగానికి ఇందిరమ్మ కాలువల ద్వారా నీళ్లు ఇస్తే చివరి ఆయకట్టకు నీళ్లు అందని రైతంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఉచిత విద్యుత్తు అందిస్తామని వైయస్ రాజశేఖర్ రెడ్డి హామీ ఇస్తే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకుంటారని ఎద్దేవ చేశారన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాయి రైతంగానికి ఉచిత విద్యుత్తు పథకాన్ని ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నరకాలవడ్లను ప్రోత్స హించేందుకు రైతులకు సన్న రకాలకు 500 ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క 277 కోట్ల నిధులను విడుదల చేశారని తెలిపారు.రోడ్ల సమస్యలను మంత్రి అడ్లూరితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. అనంతరం రాయికల్ పట్టణంలో బస్వన్న నృత్యాలు తిలకించి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి, నాయకులు తంగేళ్ల రమేష్,కొయ్యడి మహిపాల్, కడకుంట్ల నరేష్, మున్ను,మోబిన్,బత్తిని భూమయ్య ,రాకేష్ నాయక్, మండ రమేష్, మసూద్,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 16 :** కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంప్ కార్యాలయంలో గురువారం సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వ హించారు.పల్లె సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా సాగాయి.ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో అలంకరించగా, సిబ్బంది పండుగ వాతావరణంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ,సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసే ముఖ్యమైన పర్వదినమని తెలిపారు. వ్యవసాయం,ప్రకృతి,కుటుంబ బంధాల ప్రాధాన్యతను ఈ పండుగ ప్రతిబింబి స్తుందన్నారు.అధికారులు,ఉద్యోగులతో కలెక్టర్ ఆత్మీయంగా మమేకమై పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఉద్యోగుల మధ్య ఐక్యత మంచి వాతావరణం పెంపొందించేలా వేడుకలు నిర్వ హించడం అభినందనీయమని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గిరిజన సాంప్రదాయ వైద్యుల సామర్ధ్య శిక్షణ ప్రారంభం

**-జ్యోతి ప్రజ్వలన చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జనవరి 16 :** కేంద్రగిరిజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించేలక్ష్యం తో హైదరాబాద్ శివారుచేగూరు గ్రామం కన్హశాంతివనంలోరెండు రోజులపాటు నిర్వహిస్తున్న "కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ ఫర్ ట్రైబల్ హీలర్స్ ఆన్ స్టెంతని హెల్త్ ఔట్రీచ్ ఇన్ ట్రైబల్ ఏరియాసు శిక్షణకార్యక్రమ ప్రారంభోత్సవం లో శుక్రవారం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం, కేంద్ర సహాయ మంత్రి దుర్గాదాస్ఉఈకే తోపాటు రాష్ట్ర సాఘీక శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పాల్గొనిజ్యోతి ప్రజ్వలనచేశారు. దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న సంప్రదాయ ఆరోగ్య హీలర్లు,వైద్య నిపుణులు, పెద్దసంఖ్య లోపాల్గొననున్నారు. గిరిజనుల సంప్రదాయవైద్య పరిజ్ఞానాన్ని ఆధునిక ఆరోగ్య వ్యవస్థతోఅనుసంధానం చేస్తూ సమగ్ర ఆరోగ్యసేవలను అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, భారత వైద్య పరిశోధన మండలి కి చెందిన ఉన్నతాధికారులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**-లబ్ధిదారులకు చెక్కులు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 16 :** శుక్రవారం కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం 159 మంది లబ్ధిదారులకు రూ. 1,59,18,444/-(ఒక కోటి యాభై తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు) విలువగల చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడింది ఈసందర్భంగా ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు



# ఎంఐఎంలో మొదలైన మున్సిపల్ ఎన్నికల సందడి

**-ప్రజల మద్దతు ఉన్న వారికే టికెట్లు కేటాయిస్తాం**
**-40డివిజన్ల నుంచి 140 మంది ఆశావాహుల కు దరఖాస్తులను అందజేసిన గులాం అహ్మద్ హుస్సేన్**





**చురకలు, విలేఖరి,కరీంనగర్, జనవరి 16 :** ఎంఐఎం పార్టీలో మున్సిపల్ ఎన్నికల కోలాహలం మొదలైంది. శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుసలాంలో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆపార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. నగరంలోని 40 డివిజన్ల నుంచి మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా ఎంఐఎం తరపున పోటీ చేసే 140మంది ఆశావాహులకు ఎంఐఎం పార్టీ దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఏఐఎంఐఎం దారుసలాం హైదరాబాద్ పేరిట ఏదైనా జాతీయ బ్యాంకులో 3000వేల డీడీతో, దరఖాస్తు ఫారాలను నింపి ఈనెల 20న సాయంత్రం 6 గంటల వరకు ఎంఐఎం పార్టీ కార్యాలయం కరీంనగర్లో అందజే యాలని పేర్కొన్నారు. ప్రజల మద్దతు ఉన్నవారికి గెలుపు గుర్రాలకు ఎంఐఎం పార్టీ టికెట్లు కేటాయిస్తుందన్నారు. ఎవరైనా టికెట్లు ఇప్పిస్తామని మీదగ్గరకు వస్తే ఆశావాహులు నమ్మవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసిన ఫారాలను డిడిలతో సహా పార్టీ హైకమాండ్ కు పంపించడం జరుగుతుందని అనంతరం మూడు రకాల సర్వేలు నిర్వహించి, గెలిచే సత్తా ఉన్న వారిని గుర్తించి, ఫైనల్ గా పార్టీ అధినేత ఆదేశాల మేరకు బీఫారాలను అందజేస్తామన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై కృషి చేయాలని కోరారు.ఒక డివిజన్ నుంచి నలుగురు లేదా ఐదుగురు ఆశావాహులు ఉంటే వారిలో గెలిచే సత్తా ఉన్న నాయకుడికి టికెట్లను కేటాయిస్తామని టికెట్ రాని మిగతా నలుగురు నిరాశ చెందకుండా పార్టీ బలోపేతం కోసం, హై కమాండ్ ఆదేశాలను శిరసా వహించి టికెట్ ఇచ్చిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీ నియమాలని ఉల్లంఘించి హైకమాండ్ ఆదేశాలను ధిక్కరిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీ నాయకులు బర్కత్ అలీ, సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి,ఇబ్రహీం,అఖీల్ ఫిరోజ్,అలిబాబా,అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్,అరిఫ్ అహ్మద్,అన్నిమల్ల సురేష్, సాజిద్,లింగంపల్లి శ్రీనివాస్, మజారుద్దీన్,వాజిద్ అలీఖాన్,అజీముల్లా ఖాన్,ఫసియుద్దీన్ ఖాలీద్,జమ్మూ ఇష్తీయాక్,ఆవేజ్ తదితరులు పాల్గొన్నారు.